Download Telangana SCERT 5th × | https://scert.telangana.gov.in/PD ×
https://scert.telangana.gov.in/PDF/publication/ebooks/5_TEL.pdf
Apps Gmail YouTube Maps Online Classes - Ak... Online Classes - Ak... k Online Classes - Ak... New Tab
5_TEL.pdf

## వట్టికోట ఆళ్వారుస్వామి

వందనాలు ప్రజల మనిషి వట్టికోట ఆళ్వారూ!
వలపుతోంది పిడికిలెత్తి తెలంగాణ జోహారు!!

కన్నతల్లి కడుపులోన కల ఏదో కన్నావు
ఉద్యమాల ఉగ్గుబువ్వ చిన్ననాడె తిన్నావు
బతుకు పోరులోన జనం వెతలు వారు విన్నావు
వందనాలు ప్రజల మనిషి వట్టికోట ఆళ్వారూ!
ఉప్పెనగా ఎగిసిపడిన చైతన్యపు చప్పుడా!!

అదృశ్యం మూటగట్టి నెత్తికెత్తుకున్నావు
ఆశయాల పుస్తకాలు ఊరూరుకు పంచావు
గ్రంథమాల కట్టి చరిత బంధనాలు విప్పావు
గ్రంథాలయ ఉద్యమమై గడికి ఎదురు నిలిచావు
వందనాలు ప్రజల మనిషి వట్టికోట ఆళ్వారూ!
రణాలు నెదుర్కొన్న అక్షరాల జైతారూ!!

జైలులోన జనజీవన విలువలు కనుగొన్నావు
కులమతాల పొదుల్ల కూడ పుట్టుకున్నావు
భూస్వామ్యం కొల్లగొంద బువ్వ దొరకదన్నావు
భూ విముక్తి ఉద్యమంలో ముద్దుకట్టి నిలిచావు
వందనాలు ప్రజల మనిషి వట్టికోట ఆళ్వారూ!
అగ్నిధార అలుముకున్న త్యాగాల సెలయేరూ!!

కాలాన్నే దీబ్బకొని కలమై తిరిగొస్తావా
కాలగతిని తెలంగాణ బాటలు నిర్మిస్తావా
వలస తెరలు కమ్మేసిన వెలుగులు విరజిస్తావా
వందనాలు ప్రజల మనిషి వట్టికోట ఆళ్వారూ!



సుప్రసిద్ధ రచయిత, సాహితీవేత్త, కాలికరం కథారచయిత వట్టికోట ఆళ్వారు స్వామి నల్గొండ జిల్లాలోని చెరువు మాదారంలో 01-11-1915 నాడు జన్మించారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్ళారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన శుభసందర్భంలో 2015వ సంవత్సరంలో వట్టికోట ఆళ్వారు స్వామి శతజయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. దీన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులోని సిటీసెంట్రల్ లైబ్రరీకి వట్టికోట ఆళ్వారు స్వామి పేరును పెట్టి నివాళులు అర్పించింది. ఈయన 05-02-1961 నాడు మరణించారు. తెలంగాణలోని సాహితీప్రియులకు ఈయన స్ఫూర్తి కలిగించారు. తెలంగాణ ప్రజలకు ఆరాధ్యులైనారు.

## పైడిమర్రి వేంకట సుబ్బారావు




బడి కార్యక్రమాలు ప్రార్థనతో ప్రారంభమవుతాయి. ప్రార్థనలో "వందేమాతరం", మన రాష్ట్ర గీతం, మన జాతీయ గీతం "జనగణమన" పాడుతాం. ప్రతిజ్ఞ చేస్తాం. ప్రతిజ్ఞ రాసింది ఎవరో తెలుసా! పైడిమర్రి వేంకట సుబ్బారావు. ఈయన నల్లగొండ జిల్లా అన్నెపర్తిలో 1916 జూన్ 10న పుట్టారు. రాంభాయమ్మ, రామయ్య ఈయన తల్లిదండ్రులు. చిన్నప్పటి నుండి దేశభక్తి ఎక్కువ. తను పుట్టిన నేల మీద గౌరవం ఎక్కువే. అలా పెరిగిన పైడిమర్రి ట్రెజరీ శాఖలో పనిచేశారు.

విశాఖపట్నంలో పనిచేస్తున్నప్పుడు 1962లో చైనా యుద్ధం వచ్చింది. చైనా ప్రభుత్వం ఆ దేశ విద్యార్థులకు, యువకులకు దేశభక్తి కలిగించే పాఠాలు పెట్టారు. మన విద్యార్థులకు కూడా అలాంటి పాఠాలు, పాటలు ఉండాలనుకున్నారు. అందుకే ప్రతిజ్ఞ రాశారు.

పైడిమర్రి రాసిన ఈ ప్రతిజ్ఞ 1963లో ఆనాటి ప్రభుత్వం అధికారికంగా పాఠ్య పుస్తకాలలో చేర్చింది. ప్రతి రోజు ప్రార్థనలో విద్యార్థులచే చదివించాలని ఉత్తర్వులు ఇచ్చింది. కొన్ని రోజుల తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రతిజ్ఞను ఇంగ్లీష్‌తో పాటు భారతీయ భాషల్లోకి అనువాదం చేయించింది. జనగణమన, వందేమాతరం లాగా ప్రతిజ్ఞకు కూడ అంత గుర్తింపు వచ్చింది.

పాఠ్య పుస్తకాలు ఉన్నంత కాలం సుబ్బారావు పేరు నిలిచే ఉంటుంది. ట్రెజరీ అధికారిగా పనిచేసిన పైడిమర్రి 1971లో ఉద్యోగ విరమణ చేశారు. తర్వాత హోమియో వైద్యుడిగా నల్లగొండ పట్టణంలో దవాఖాన నడిపారు. రోగులకు పైసలు తీసుకోకుండా మందులు ఇచ్చేవారు.



పైడిమర్రికి తెలుగుతో పాటు సంస్కృతం, ఉర్దూ, పారసీ, ఇంగ్లీష్, అరబ్బీ భాషలు కూడ వచ్చు. కవిత్వం రాశారు కథలు రాశారు. అరబ్బీలోని కవిత్వాన్ని తెలుగులోకి అనువదించారు. చాల తెలివైనవారుగా గుర్తింపు పొందారు. 1988 ఆగస్ట్ 13న చనిపోయారు. ఇంత గొప్ప

Type here to search
ENG 16:21 21-10-2020